

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి..

- ఎంపీడీవో స్మిగ్ధా రెడ్డి 02

ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం 18 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:16

# ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపలి

**తిమ్మాపూర్ ఆగస్టు 17 (ప్రజాజ్యోతి ):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించడం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లా డారు.

మిగతా 2 లో

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, సీఎంఆర్ బకాయిలపై కఠిన చర్యలు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- 38 మంది రైస్ మిల్లర్ల వద్ద రూ.238 కోట్ల మేర బకాయిలు- 7 క్రిమినల్ కేసులు నమోదు, ఒకరిపై పీడీ యాక్ట్ అమలు
- 31 మిల్లుల్లో పంచనామా కొనసాగింపు 02



# పేద కుటుంబాల పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం

- ప్రభుత్వం మారితేనే ప్రజలకు సంక్షేమ పరిపాలన
- పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలి
- జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే

02

# పేద కుటుంబాల పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం

మొదటిపేజీ తరువాయి

**పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 17 ప్రజాజ్యోతి;**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని, అర్హులైన వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ ధర్నాలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా మౌనం వీడి వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని కోరారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలలో జాప్యం కారణంగా అర్హులైన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హత ఉన్న వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో జాప్యం చేస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై హైకోర్టులో వెంటనే కౌంటర్ దాఖలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు ఆర్థిక సాయం విడుదల చేయాలి. అర్హులైన వృద్ధులకు పెన్షన్లు, పెండింగ్ నిధులు వెంటనే మంజూరు చేయాలి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ధర్నా అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై నెలకొన్న సందిగ్ధతకు ప్రభుత్వం వెంటనే తెరదించాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కల్పించే పథకాలపై మౌనం ఎందుకు? వృద్ధుల పెన్షన్ల విషయంలో జాప్యం ఎందుకు?" అంటూ టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలు, వృద్ధులకు న్యాయం జరిగే వరకు ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దాసరి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మార్కు లక్ష్మణ్, కొయ్యడ సతీష్, పెంచాల శ్రీధర్, విక్రం తదితర నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మొదటిపేజీ తరువాయి

తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇజ్జగిరి లింగవ్వ అనే ఒంటరి మహిళ పెన్షన్ కోసం పెట్టుకున్న అర్జీని పరిశీలించి అక్కడికక్కడే పెన్షన్ మంజూరు పత్రాన్ని ఎమ్మెలే ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే ప్రజావాణి నిర్వహించడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు సానుకూల దృక్పథంతో పరిశీలించి,నిబంధనల మేరకు వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించడం వల్ల ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. తమ సమస్యలను మండలస్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నివేదించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజీవ్ మల్హోత్ర, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి సురేందర్,మండల వైద్యాధికారి డాక్టర్ పుల్లారావు, ట్రాన్స్ కో ఏఈ ఖాసీం,సీఐ బొల్లం రమేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,స్థానిక సర్పంచ్ గంకిడిలక్ష్మారెడ్డి,నుస్తులాపూర్,పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,ఆత్మకమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి,కొత్త తిరుపతిరెడ్డి, పెరుక రవీందర్, పొన్నాల సంపత్,కేతిరెడ్డి ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణికి అనూహ్య స్పందన

- సమస్యల పరిష్కారంలో ప్రజావాణితో వేగవంతం

- ఎంపీడీఓ కృపాకర్ వెల్లడి

**ఎండపల్లి, ఆగస్టు 17,ప్రజాజ్యోతి:**

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో,ప్రారంభమైందిఎంపీడీవో కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు, స్వీకరించారు.వివిధ గ్రామాల ప్రజలు సంక్షేమ పథకాలు, పింఛన్లు, భూ సమస్యలపై పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర 11 రకాల వినతులను సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు నేరుగా అధికారులకు సమస్యలు వివరించడంతో ప్రజావాణికి మంచి స్పందన లభించింది.వినతులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృపాకర్ తెలుపుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పించారు. ప్రతి వినతిని సంబంధిత అధికారులు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని , సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి..

మొదటిపేజీ తరువాయి

**కోనరావుపేట, ఆగస్టు.17(ప్రజాజ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి అన్నారు సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం15 దరఖాస్తులు వచ్చాయి ఇందులో 10 హౌసింగ్ 3 రెవెన్యూ 1 విద్యుత్1 విద్య. సమస్యలపై అర్జీదారులు దరఖాస్తు చేసుకున్నారని ప్రతి దరఖాస్తులు పరిశీలించి వివిధ శాఖలకు త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్టు ఆమె తెలిపారు ఈ సమావేశానికి తాసిల్దార్ వరలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, సీఎంఆర్ బకాయిలపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి

**పెద్దపల్లి, ఆగస్టు-17 ప్రజా జ్యోతి;**

ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకుని, నిబంధనల ప్రకారం సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా బకాయిలు పెట్టిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్‌కు సంబంధించి లి38 మంది రైస్ మిల్లర్ల వద్ద సుమారు రూ.238 కోట్ల మేర బకాయిలులి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, తరలింపు, లెక్కల్లో చూపకపోవడం తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, రికార్డులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వ ధాన్యం విషయంలో 7 క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒకరిపై పీడీ యాక్ట్ కేసు కింద చర్యలు తీసుకున్నట్లులిలి తెలిపారు. మరో లిలి31 రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు, సీఎంఆర్ డెలివరీ, సంబంధిత రికార్డులపై పంచనామా ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం ప్రజాధనం ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి అని, కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని నిబంధనల మేరకు మిల్లింగ్ చేసి, నిర్ణీత సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పగించిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా ఉంచడం, ఇతర అవసరాలకు మళ్లించడం లేదా సీఎంఆర్‌ను అందించకుండా బకాయి పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు.సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని లక్ష్మీ ఇండస్ట్రీస్‌పై ఆగస్టు 6న నిర్వహించిన తనిఖీలో ప్రభుత్వ ధాన్యం నిల్వలు భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించినట్లులి కలెక్టర్ తెలిపారు. 2023–24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మొత్తం లి7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్‌గాలి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, 25 శాతం పెనాల్టీతో కలిపి లిరూ.24.18 కోట్ల మేర డిఫాల్ట్ మొత్తంలి ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో సంబంధిత మిల్లర్ ప్రభుత్వ ధాన్యాన్ని సక్రమంగా లెక్కించకపోవడం, సీఎంఆర్‌ను అందించకపోవడం వంటి అంశాలపై టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసలు రికార్డులు, ధాన్యం అప్పగింత వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు, రవాణా వివరాలు, భౌతిక తనిఖీ నివేదికలను పరిశీలించి పూర్తి వివరాలను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు.కొన్ని మిల్లుల వద్ద గత సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం కూడా భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత రికార్డులను పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బకాయిల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా లితనిఖీలు, పంచనామాలు, రికార్డుల పరిశీలన నిరంతరం కొనసాగించాలనిలి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన సీఎంఆర్‌ను సకాలంలో అందించడంతో పాటు, బకాయిలను పూర్తిగా వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై లిక్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, బకాయిల వసూలు, రెవెన్యూ రికవరీ తదితర చట్టపరమైన చర్యలులి తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న వెంగల్ రెడ్డికి ఘన సన్మానం

**ముస్తాబాద్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి ):**

ఎన్‌డీపీసీఎల్ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వెంగల్ రెడ్డి ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం తెర్లుమద్ది గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ ప్రజలు వెంగల్ రెడ్డి సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఆయన చూపుతున్న అంకితభావం, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైతి నవీన్, కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, అంతడుపుల మంజుల, దేవయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు బైతి యాదగిరి, బైతి కనకయ్య, మధునూరి పరశురాములు, రాజలింగయ్య తదితరులు పాల్గొని వెంగల్ రెడ్డిని అభినందించారు.



# రజకుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

**ముస్తాబాద్: ఆగస్టు 17(ప్రజా జ్యోతి ):**

రజక సహకార కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దాసరి రాజు అజయ్ కుమార్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా రజక యువజన నాయకుడు మీడిదొడ్డి భానుకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రజకుల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చైర్మన్‌తో చర్చించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రజక సోదరుల సంక్షేమం పట్ల తనకు ప్రత్యేక శ్రద్ధ, చిత్తశుద్ధి ఉందని డాక్టర్ దాసరి రాజు అజయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో రజక భవన నిర్మాణం, ఆర్థిక సహాయ పథకాల అమలు, రజక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రజకుల అభ్యున్నతికి అవసరమైన సహకారం అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భానుకుమార్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ముస్తఫా నగర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన సర్పంచ్ బండ సుకన్య

**గంభీరావుపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) ;**



గంభీరావుపేట మండలం ముస్తాఫానగర్ గ్రామంలో పలు అభివృద్ధి లో భాగంగా సీసీ రోడ్డు పనులు సోమవారం సర్పంచ్ బండ సుకన్య మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివంది దేవేందర్ వార్డు సభ్యులు చెరిపెల్లి సరస్వతి వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ చేరుపల్లి సాగర్ మారబోయిన లావణ్య గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్ గ్రామ పెద్దలు వివిధ అన్ని పార్టీల నాయకులు బండ దేవయ్య బండ రవికుమార్ కొక్కు రాజయ్య, కూడెల్లి ప్రవీణ్ కుమార్ బండ రమేష్ కుడుకల తిరుపతి, నర్సింలు, కిషన్, ఎల్లం, సురేందర్, తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేదకుటుంబాలకు ఆసరాగానిలిచే కళ్యాణలక్ష్మిని రద్దు చేసేకుట్రను విరమించుకోవాలి:బీఆర్ఎస్ పార్టీ డిమాండ్

**వేములవాడ,ఆగస్టు,17:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టి ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు గారి ఆదేశాలతో పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ ప్రభుత్వం హైకోర్ట్ లో ప్రైవేటు వ్యక్తి ఉచితాలు రద్దు చేయాలని ప్రజా ప్రయోజనాల వాజ్యం దాఖలు చేస్తే ఉచిత పథకాలు ఏందుకు కొనసాగాలంటూ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయమానీ నోటిస్ లు ఇస్తే నెలదాటిన ప్రభుత్వ న్యాయవాదులు ఇంతవరకు స్పందించకుండా పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేయాలనే కుట్ర జరుగుతుందని మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు,సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ ఆరోపించారు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాన్ని 2014లో ఆక్టోబర్ 2న మేనిఫెస్టోలో పెట్టకున్నా ఎస్సి,ఎస్టీలకు,మైనారిటీ మొదటగా 51,000లు క్రమక్రమంగా 75,000లు ఆందరికి 1,00,116లు గత ప్రభుత్వం పేదలకు అందించిందని ఈ పథకాన్నీ యథావిధిగా కొనసాగిస్తూ మెనిఫెస్టోలో పెట్టిన ప్రకారం లక్షతో పాటు తులం బంగారం ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలో పార్టీ శ్రేణులు పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. 2023 లో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ సంవత్సరం డిసెంబర్ 9 తారిఖు లక్షతో పాటు తులం బంగారం ఇస్తా ఆనీ మహిళల ఓట్లు దండుకోనీ ప్రభుత్వం వచ్చాక మహిళలందరిని మోసం చేశారనీ అన్నారు. నాడు కెసిఆర్ ప్రభుత్వం తల్లి,బిడ్డల సంక్షేమం కోరకు గర్భిణిలకు అంగన్వాడీ సెంటర్లో న్యూట్రిషన్ కీట్,కెసిఆర్ కిట్ పథకం రద్దు చేశారనీ పేదలకు అర్దిక భారం కాకుండా ఆండగా ఉండే ఈ సంక్షేమ పథకాన్నీ కూడా తొలగించేందుకు రేవంత్ సర్కార్ కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ, ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని నాయకులు ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్‌ను కలిసి ప్రభుత్వానికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ కోనసాగేలా నివేదిక పంపాలని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకాలు ఎంతో ఆసరాగా నిలిచాయని బీఆర్ఎస్ మహిళ కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి,వెంగళ ఆనితలు పేర్కొన్నారు. కెసిఆర్ ఇచ్చిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి కుట్రలు చేయకుండా లబ్ధిదారులందరికీ లక్షతో పాటు తులం బంగారం సహాయం అందేలా పథకాలను కొనసాగించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు నిరసన కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల లావణ్య-శ్రీనివాస్, ఏనుగు తిరుపతిరెడ్డి,వెంగళ శ్రీకాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు గూడూరి మధు, సిరిగిరి రాంచందర్,మారం కుమార్,కోండ నర్సయ్య,రేగుల రాజేశం,పెద్ది రాజు,గోస్కుల నర్సయ్య,ఉల్లెందుల హన్మంత్,మహిళ నాయకురాళ్లు మొట్టల ఆనూష,జంగిటి శ్రీనిధి,పెద్ది లలిత,మంతె సందిప్,సుంకపాక రాజు,వెంకట్ రెడ్డి,సత్తిరెడ్డి,నిమ్మశెట్టి రాజు,కనకయ్య,రాధకిషన్ రావు,జంగిటి సంజీవ్,బోల్లం దేవరాజు,జడల చిన్న శ్రీనివాస్,బోజ్జ శ్రీనివాస్,పబ్బ మహేశ్,నీరటి మల్లేశం,ఆంజత్ పాషా,రఫిక్,నాగుల రాము,ఆసద్,హరిష్,ఆరుణ్,కిరణ్,ప్రవిణ్,చంద్రమోహన్,తదితరులు మహిళలు ఉన్నారు.

# మెట్లు ఎక్కలేక వృద్ధులు, వికలాంగుల అవస్థలు
## ఆధార్ కేంద్రాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలని డిమాండ్

**వేములవాడ, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**

వేములవాడ పట్టణంలోని సి.నా.రే కళామందిర్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం మొదటి అంతస్తులో ఉండటంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం ఆధార్ సేవల కోసం కేంద్రానికి వచ్చిన పలువురు తమ సమస్యలను ప్రజాజ్యోతి విలేకరికి విన్నవించారు.మెట్లు ఎక్కి మొదటి అంతస్తుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ సేవల కోసం వచ్చే వారికి అనుకూలమైన సౌకర్యాలు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఆధార్ కేంద్రం నిర్వాహకుడు శ్రీనివాస్‌ను వివరణ కోరగా, ప్రభుత్వం సూచించిన స్థలంలోనే ఆధార్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.అయితే వృద్ధులు, వికలాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఆధార్ కేంద్రాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చి, అందరికీ సులభంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# ఫార్వర్డ్ బ్లాక్‌లో భారీగా చేరికలు
## - బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 17 ప్రజాజ్యోతి;**

పెద్దపల్లి పట్టణంలోని బందారి కుంట 19వ వార్డుకు చెందిన పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కుక్కు శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ..19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ (మార్కెట్) తన యూత్ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తామని వారు తెలిపారు.చేరికల సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా నిలిస్తే రాజ్యాధికారం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, పేర్క సాగర్, మెహారాజ్, కుక్క చరణ్, మాచర్ల సాగర్, పేర్క సాయి నరేష్, శ్రావణ్, సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నవాబ్, ఎండీ గౌస్, ఇంతియాజ్ ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ సోను, షకీల్, ఆఫీజు, చంద్ పాషా, నవీద్ హజార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ ప్రజా వాణికి 5 దరఖాస్తులు
## - హాజరైనఎంపీడీవోశ్రీనివాస్, తహసీల్దార్అబూబకర్,అధికారులు

**వేములవాడ,ఆగస్టు,17:ప్రజాజ్యోతి.**



వేములవాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'మండల ప్రజావాణి' కార్యక్రమానికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి 5 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 4 అర్జీలు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక్క దరఖాస్తు నమోదైంది. బాధితుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన అధికారులు, వాటిని పరిశీలించి త్వరలోనే తగిన పరిష్కారం చూపుతామని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాస్, రూరల్ తహసీల్దార్ అబూబకర్, మండల విద్యాధికారి (ఎంఈఓ) కిషన్ తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై రెండు పాడి గేదలను ఇవ్వాలి

**గంభీరావుపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి);**

పాడి గేదెలపై 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వాలని గంభీరావుపేట మండలానికి చెందిన కరీంనగర్ డైరీ అధ్యక్షులు కోటయ్య గారి రాజేందర్ రెడ్డి తో పాటు పలువురు పాడి రైతులు సోమవారం కరీంనగర్ లోని పాడి రైతుల ర్యాలీలో పాల్గొని, అధ్యక్షులు, కార్యదర్శులకు, పాడి రైతులు అందరు కలిసి కరీంనగర్ డైరీ నుండి కలెక్టర్ ఆఫీస్ వర. ఈ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ, లీటర్ పాలకు ప్రభుత్వం లీటర్ కు నాలుగు రూపాయల పెండింగ్ ఇన్సెంటివ్ విడుదల చేయాలని, ప్రతి రైతుకు 50 శాతం సబ్సిడీపై రెండు పాడిపశులు ఇవ్వాలని మరియు. ధరణిలో కరీంనగర్ డైరీ పేరు మీద ఉన్న భూమిని భూభారతిలో తెలంగాణ ఫెడరేషన్ మీద మార్చాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో గంట రమేష్ , శంకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# మొక్కల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లిలో సోమవారం రోజు వి బి జి రాంజీ పథకంలో మొక్కల పంపిణీ మరియు ఫారం పండు పనులను ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ పథకాల గురించి వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపేట ప్రజావాణి 7 దరఖాస్తులు....
## - ఎంపీడీవో సత్తయ్య....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 17(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో సత్తయ్య ఎం పి ఓ గౌరీ శంకర్ మండల తాసిల్దార్ సుజాత పాల్గొన్నారు .ఈరోజు ఏడు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో సత్తయ్య తెలిపారు.



# గంభీరావుపేట ప్రజావాణిలో 7 ఫిర్యాదులు

**గంభీరావుపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రాజేందర్, తహసిల్దార్ మారుతి రెడ్డి మరియు అధికారులు పాల్గొని ప్రజావాణి నిర్వహించి ఫిర్యాదులనుస్వీకరించారు. ప్రజావాణిలో 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. ఇందులో హౌసింగ్ డిపార్ట్మెంట్ 3, మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్లో 3, విద్యా శాఖలో 1, ఫిర్యాదు వచ్చినట్లు పేర్కొన్నారు. మండలంలో మొదటిసారి ప్రజావాణి నిర్వహించడంతో తక్కువ ఫిర్యాదులు వచ్చాయని, వచ్చే ప్రజావాణినిలో మండల ప్రజలు పెద్ద ఎత్తున ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసి సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంటి గంగారం, మండల వ్యవసాయ అధికారి, సలావుద్దీన్, విద్యుత్ ఏయి ఆనంద్ కుమార్, హౌసింగ్ ఏఈ భవ్య తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- CITU జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

**కొనరావుపేట, ఆగస్టు.17(ప్రజాజ్యోతి)**

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, అన్నారు సోమవారం మండలంలోని కనగర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. అర్హులైన బీడీ కార్మికులు,వృద్ధులకు పెన్షన్లు వెంటనే అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు.ప్రభుత్వం, యాజమాన్యాలు కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని, తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, లావణ్య, భాస్కర్, లత, శివ, లక్ష్మణ్, శోభారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోనే ప్రజావాణి కార్యక్ర మం ,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వేములవాడ,ఆగస్టు,17:ప్రజాజ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ప్ర జావాణి కార్యక్ర మాన్ని మం డల ప్రజలందరూ సద్విని యో గంచేసు కోవాలని వేములవాడ,అర్బన్,తాసిల్దార్ ,ప్రజావాణికన్వీనర్ కోరారు.వేములవాడ అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలప్రజలుతమసమస్యలనుప్రజావాణిలోదరఖాస్తుఇచ్చిసమస్యలనుపరిష్కరించుకోవాలన్నారు.తెలంగాణప్రభుత్వముమండలప్రజలసౌకర్యంకోసంమండలస్థాయిలోనేప్రజావాణికార్యక్రమన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయంపది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందన్నారు.కార్యక్రమంలో అన్ని శాఖల అ ధికారులు ఉంటారని ప్రజలు మీసమస్యలపై దరఖాస్తు ఇచ్చి మీసమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.ఈరోజు ప్రజా వాణిలో 7దరఖాస్తు లు వచ్చి నావి అందులో, రెవిన్యూ 5, వెటర్నరీ 1, హౌసింగ్ 1,పెన్షన్ ల కొరకు 4,వచ్చినట్లు,7ఆన్లైన్ చేసినట్లు వెల్లడించారు.



# ప్రజావాణిలో ఏవోను మార్చాలని విజ్ఞప్తి

**ముస్తాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ప్రజావాణికి హాజరై మండల ఏవో (అగ్రికల్చర్ ఆఫీసర్) అందుబాటులో ఉండడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రైతులకు అవసరమైన సమయంలో ఏవో అందుబాటులో లేకపోవడంతో పంటల సాగు, విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సంబంధిత సలహాలు తదితర విషయాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ సీజన్లో రైతులకు సకాలంలో సూచనలు, సలహాలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న ఏవోను మార్చి, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేలా చురుగ్గా పనిచేసే నూతన ఏవోను ముస్తాబాద్ మండలానికి నియమించాలని ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను విజ్ఞప్తి చేశారు.మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ సేవలు సకాలంలో అందేలా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బొంపల్లి సురేందర్ రావు కోరారు.




# కాయిత శంకర్ వర్ధంతి సందర్భంగా పుస్తకాల పంపిణీ

**చొప్పదండి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కాయిత శంకర్ 19 వ వర్ధంతి సందర్భంగా తన కుమారులు కాయిత వంశీ , కాయిత సాయి కలిసి గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలల్లో పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్య , దుశాంత్ రెడ్డి , పలోజీ వెంకటరమణ, గుంట ఐలయ్య , నాగసముద్రాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్‌లో ప్రజావాణి కేంద్రం

**ముస్తాబాద్, ఆగస్టు 17( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండల పరిధిలోని గ్రామాల ప్రజల స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రజావాణి సహాయ కేంద్రాన్ని సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీవో పి. లచ్చాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పి. లచ్చాలు మాట్లాడుతూ ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపాలని సూచించారు. తమ పరిధిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజావాణిలో మొత్తం 18 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఇందులో ఎంపీడీవోకు 03, ఎమ్మార్వోకు 04, ఎంఏఓకు 02, ఎంపీఓకు 03, హౌసింగ్‌కు 05, ఏఈ (ఇరిగేషన్)కు 01 దరఖాస్తు అందినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

**ముస్తాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**



కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, రాష్ట్ర నాయకుడు మెంగని మనోహర్ ఆరోపించారు. సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీపై ప్రస్తుతం హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంపై తగిన విధంగా స్పందించకుండా పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు.కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు చారిత్రాత్మకమైనవని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామాల్లో పర్యటించిన కేసీఆర్ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించారని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు బాల్యవివాహాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ పథకాలను ప్రారంభించారని వివరించారు.ఈ పథకాల ద్వారా ఇప్పటివరకు సుమారు 13 లక్షల పేద కుటుంబాలు లబ్ధి పొందాయని వారు తెలిపారు. పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ పథకాలను నిలిపివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎండి. నవాజ్, పట్టణ యూత్ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, కోడె శ్రీను, పల్లె సత్యం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం పై ప్రజావాణిలో ఫిర్యాదు...

- ఆలయ భూములు రక్షించాలన్న పాలకవర్గం...

**రామడుగు, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

రామడుగు మండలంలోని గుండి రెవెన్యూ పరిధిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూమిలో గోపాల్రావుపేట గ్రామానికి చెందిన ఖర్బు లింగయ్య దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని సోమవారం గుండి గ్రామ పాలకవర్గం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారులు స్పందించి హద్దులు ఏర్పాటు చేసి ఆలయ భూమిని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.




## ముగిసిన ఏయ్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు...

**రామడుగు, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అన్న అక్క మెంటార్ షిప్ కార్యక్రమంలో భాగంగా రామడుగు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతులు విజయవంతంగా ముగిశాయి అన్నట్లు నోడల్ ఆఫీసర్ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 15 రోజుల్లో 30 గంటల బోధన చేసే విద్యార్థుల చేత సాధన చేయించామని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, అప్లికేషన్స్ కోడింగ్ పైతాన్ లాంగ్వేజ్ వంటివి నేర్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణ భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ నితిన్, కామర్స్ విభాగ నోడల్ అధికారి మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మన్నుదన్ రెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారి కవిత, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాములపల్లిలో ఉత్తమ బీఎల్ఓ తిప్పారపు వీరన్నకు ఘన సన్మానం

**ఇల్లందకుంట, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):**

ఉత్తమ బీఎల్ఓగా ఎంపికైన తిప్పారపు వీరన్నను శ్రీరాములపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గం, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఎన్నికల విధుల్లో భాగంగా ఓటర్ల జాబితా నిర్వహణ, ఓటర్లకు అవసరమైన సమాచారం అందించడం, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు తిప్పారపు వీరన్నను ఉత్తమ బీఎల్ఓగా ఎంపిక చేయడం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తిప్పారపు వీరన్న మాట్లాడుతూ తనను ఉత్తమ బీఎల్ఓగా ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి అభినందించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఎన్నికల విధులను మరింత బాధ్యతగా, నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, హుజురాబాద్ కాంగ్రెస్ యువజన సెక్రటరీ గొడుగు మానస రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్యాక్స్ చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీడీవో

**ఇల్లంతకుంట ఆగస్టు 17(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ప్యాక్స్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పుట్కూరి వెంకట రమణారెడ్డి ని సోమవారం రోజు మండల ఎంపీడీవో వై శశికళ ఎంపీఓ వాజీర్ , ప్యాక్స్ కార్యాలయం వద్ద నూతన చైర్మన్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య , కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తీగల పుష్పలత నాగయ్య , పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పీయంజే జ్యువెలర్స్ దోపిడీ కేసులో పోలీసుల సంచలన నిర్ణయం

## - ముఠాలో ప్రధాన నిందితులైన ఐదుగురిపై పీడీ యాక్ట్ అమలు

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ పట్టణంలోని పీయంజే జ్యువెలర్స్‌లో జరిగిన సంచలన బందిపోటు దొంగతనం కేసులో ప్రధాన నిందితులైన ఐదుగురు ముఠా సభ్యులపై పోలీసులు పీడీ యాక్ట్ అమలు చేశారు.నిందితుల నేర కార్యకలాపాలను అరికట్టడంతో పాటు ప్రజల భద్రతకు భరోసా కల్పించే ఉద్దేశంతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు.మే 3, 2026న పీయంజే జ్యువెలర్స్‌లోకి చొరబడిన దుండగులు సిబ్బందిపై తుపాకులతో కాల్పులు జరిపి సుమారు రూ.82 లక్షల విలువైన బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు.ఈ ఘటనతో కరీంనగర్‌లో తీవ్ర కలకలం రేగగా, రాష్ట్రవ్యాప్తంగా కూడా సంచలనం సృష్టించింది.కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో ప్రధాన నిందితులైన రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జాగీరా సింగ్,రావిష్ కుమార్ అలియాస్ ప్రద్యుమాన్,సూర్యమణి కుమార్ అలియాస్ సనోజ్, యాదవ్ అలియాస్ జైనుల్ అబ్దిన్, మొహమ్మద్ ఆదిల్ ఖాన్‌లపై సోమవారం పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు అమలు చేశారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలులో నిర్బంధ ఉత్తర్వులు అందజేసిన అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.నిందితులు వరుసగా నేర కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉండటం, ప్రజల భద్రతకు ముప్పు కలిగించే చర్యలను నియంత్రించాల్సిన అవసరం ఉండటంతో పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారిలో భయాన్ని కలిగించడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం కూడా ఈ చర్య ఉద్దేశమని పేర్కొన్నారు.పీడీ యాక్ట్ అమలులో కీలక పాత్ర పోషించిన కరీంనగర్ పట్టణ ఏసీపీ ఎన్. వెంకటస్వామి,కరీంనగర్ రెండవ పట్టణ సీఐ కె. సృజన్ రెడ్డి,పీడీ సెల్ పందరి,హెడ్ కానిస్టేబుల్ శంకర్‌లను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే ప్రకటించాలి

## - తపస్ రాష్ట్ర బాధ్యులు దామరపల్లి జయపాల్‌రెడ్డి

**ధర్మారం, ఆగస్టు17(ప్రజా జ్యోతి):**

పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే ప్రకటించడంతో పాటు, పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)రాష్ట్ర బాధ్యులు దామరపల్లి జయపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ధర్మారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బకాయి ఉన్న ఆరు డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. అలాగే పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి హెల్త్ కార్డు విధివిధానాలను రూపొందించి,కార్డులను అందించాలని కోరారు. హెల్త్ కార్డులకు అనుగుణంగా సేవలు అందించే ఆసుపత్రుల జాబితాను సైతం వెంటనే ప్రకటించాలని అన్నారు. అదేవిధంగా ప్రమోషన్లతో కూడిన ట్రాన్స్‌ఫర్ల షెడ్యూల్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుర్రాల గంగారెడ్డి,జిల్లా బాధ్యులు యాళ్ల రాజేందర్‌రెడ్డి,కోట శశిధర్,ముద్దసాని సతీష్, మహేందర్,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం దశరథరెడ్డి, మండల బాధ్యులు చీకటి మల్ల ప్రసాద్‌తో పాటుప్రాథమిక పాఠశాల పత్తిపాక ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# సీఐ నిరంజన్ రెడ్డికి అభినందనల వెల్లువ

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):**



నక్సల్స్ కార్యకలాపాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడికి విశేశంగా కృషి చేసి ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న కరీంనగర్ రూరల్ సీఐ అనుముల నిరంజన్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి.ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్ అందుకున్న సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.సోమవారం కరీంనగర్ సీపీ గౌస్ ఆలంను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీపీ ఆయనను అభినందించారు. విధి నిర్వహణలో ధైర్యసాహసాలు ప్రదర్శిస్తూ అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవడం కరీంనగర్ కమిషనరేట్‌కే గర్వకారణమన్నారు.పోలీస్ శాఖలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు తప్పక లభిస్తుందని పేర్కొన్నారు.సమాజ హితం కోసం అంకితభావంతో పనిచేసి ఇలాంటి అరుదైన పురస్కారాలకు ఎంపిక కావాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సీఐ నిరంజన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఐపీఎం అందుకున్న అనంతరం తొలిసారి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న నిరంజన్ రెడ్డికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు.అత్యంత అరుదైన పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి తెలిపారు.ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పోలీస్ స్టేషన్ సిబ్బంది పేర్కొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా సంతాన నాగ శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**ఇల్లందకుంట, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**

నాగుల పంచమి సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలోని శ్రీ సంతాన నాగ శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గత 25 ఏళ్లుగా నాగుల పంచమి రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.భక్తుల ఆరాధ్య దైవమైన సంతాన నాగ శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకునేందుకు స్థానిక మహిళలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు పుట్టలో పాలు పోసి అభిషేకాలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు, నాగపూజలు చేశారు.నాగుల పంచమి సందర్భంగా భక్తులు పగలంతా ఉపవాసం ఉండి స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. సర్పదోషాలు ఉన్నవారు, సంతానం



లేని దంపతులు నాగపూజలు నిర్వహిస్తే వంశాభివృద్ధి, కార్యసిద్ధి కలుగుతాయని, కాలసర్ప నాగదోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రబాటి కృష్ణ, కోశాధికారి మట్టికే రమేష్, సర్పంచ్ గుత్తికొండ రమ్యరవికుమార్, గుండా కేదారి, ఆల్లె రాజమౌళి, ఎర్రబాటి సురేందర్, లింగంపల్లి రాజేశ్వరరావుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# శ్రీరాములపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ఇల్లందకుంట, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**

ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్, కారోబార్ వీరన్న, వార్డు సభ్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, కషాయాల వినియోగంపై రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సమన్వయకర్త కుమార్ మాట్లాడుతూ నవధాన్యాలను భూమిలో చల్లడం వల్ల నేలలో కర్బన శాతం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం ద్వారా విత్తనాలకు ఆశించే తెగుళ్లను నివారించవచ్చని వివరించారు. ఒక ఎకరా పంటకు 200 లీటర్ల జీవామృతాన్ని వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు.పంట పొలాల్లో కాలిబాటలు, నారు కొనలను చుంచడం ద్వారా మొగి పురుగు సమస్యను నియంత్రించవచ్చని తెలిపారు. తక్కువ నీటితో సాగు చేసే పద్ధతుల్లో ప్రత్యామ్నాయ తడులు, పొలంలో నీటి మట్టాన్ని తెలుసుకునే పైపుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వివిధ కషాయాలను ఉపయోగించడం ద్వారా పంటలను ఆశించే పురుగులను సహజ పద్ధతుల్లో నివారించుకోవచ్చని సూచించారు.అలాగే పంచగవ్య, చేప అమినో ఆమ్లం వంటి సహజ వృద్ధి ప్రోత్సాహకాల వినియోగం, జీవ ఎరువుల ప్రయోజనాలను వివరించారు. రైతుల సమక్షంలో 20 లీటర్ల అగ్నాస్త్రం కషాయాన్ని తయారు చేసి, దాని తయారీ విధానం, వినియోగంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళా రైతులతో పాటు మొత్తం 48 మంది రైతులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది కుమార్, మమత, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ట్యాంక్ బండ్ "సర్వాయి పాపన్న గౌడ్ "విగ్రహా ఆవిష్కరణకు తరలి రండి.....

## - జై గౌడ ఉద్యమ నాయకుడు ముష్కం దత్తాత్రేయ గౌడ్...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 17( ప్రజా జ్యోతి )**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జై గౌడ ఉద్యమ నాయకుడు ముష్కం దత్తాత్రేగౌడ్ మాట్లాడుతూ మంగళవారం రోజున ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్న ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు పాల్గొంటారు కాబట్టి మన గౌడ సోదరులందరూ ట్యాంక్ బండ్ దగ్గర విగ్రహావిష్కరణకు సాయంత్రం నాలుగు గంటలకు రావాలని ఒక ప్రకటనలో కోరారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కేటాయించండి

## - బోయిని తిరుపతి సిపిఐ మండల కార్యదర్శి

**తిమ్మాపూర్,ఆగస్టు 17( ప్రజాజ్యోతి):-**


కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయం కు ప్రభుత్వ భూమి కేటాయించాలని తిమ్మాపూర్ ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందించారు.అనంతరం తిరుపతి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయం గత కొన్నేళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతుంది రిజిస్ట్రేషన్ కు వచ్చేటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుంది.ముఖ్యంగా మహిళలు టాయిలెట్లు లేక తీవ్ర అవస్థలు పడవలసి వస్తుంది వృద్ధులు వికలాంగులకు వీల్ చైర్స్ సౌకర్యం లేదు ర్యాంపు లేదు దీనివలన తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది.అలాగే పార్కింగ్ సౌకర్యం లేక రాజీవ్ రహదారి పైనే కార్లు పార్కు చేయడం వల్ల గతంలో యాక్సిడెంట్లు జరిగాయని ఇన్ని అసౌకర్యాల మధ్య రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.అలాగే ముఖ్యంగా పూర్తిస్థాయి రిజిస్టార్ అధికారి గత రెండేళ్ల నుంచి లేకపోవడం ఇన్చార్జి రిజిస్టార్ ద్వారా రిజిస్ట్రేషన్ జరిగిన చివరకు అందులో ఉన్నటువంటి కిందిస్థాయి ఉద్యోగులకే ఇంచార్జ్ రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగించినారు.దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయి సబ్ రిజిస్టార్ ను నియమించాలి ప్రభుత్వ భూమిని కేటాయించి త్వరితగరితన బిల్డింగ్ పనులు మొదలు పెట్టాలని వినతిపత్రం అధికారులను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోయిని తిరుపతి,ఖమ్మం మహేందర్,నరసయ్య,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రజావాణిలో ఏడు దరఖాస్తుల స్వీకరణ

**ధర్మారం, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండలంలోనే ప్రజావాణికి తొలి అడుగు పడింది. ధర్మారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం ఏడు దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో వేముల సుమలత తెలిపారు. వీటిలో నాలుగు రెవెన్యూ శాఖకు, మూడు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినవని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ప్రజా వాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి ఘన సన్మానం

**ఇల్లందకుంట, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని ఇల్లందకుంట మండల బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో జిల్లా అధ్యక్షుడిగా గంగాడి కృష్ణారెడ్డి పార్టీ బలోపేతానికి అందించిన నిస్వార్థ సేవలను, చేసిన పోరాటాలను నాయకులు కొనియాడారు. అనంతరం మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ.. నూతన జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఇల్లందకుంట మండల శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల రమేష్, మండల ఉపాధ్యక్షులు సామల కర్ణాకర్‌రెడ్డి, చింతల ఐలయ్య, బీజేపీ నాయకులు రావుల విజయ్‌బాబు, మురహరి గోపాల్, కోడం నవీన్, కిషన్‌రెడ్డి, కుమార్, శ్రీపాల్‌రెడ్డి, సమ్మయ్య, సంపత్, చిట్ల తిరుపతి, స్వామిదాస్, సునీల్‌తో పాటు వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.24.18 కోట్ల ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం.. ఇద్దరు అరెస్ట్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాజ్యోతి:**

రూ.24.18 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి తెలిపారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగ్లాంపల్లి గ్రామంలో ఉన్న ఎం/ఎస్ లక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు సంబంధించిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ జి. కృష్ణతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ కేసు వివరాలను వెల్లడించారు. అరెస్టైన వారిలో ఎం/ఎస్ లక్ష్మి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ రేణికుంట మధు (46), అదే సంస్థ పార్టనర్ రేణికుంట రవీందర్ రెడ్డి ఉన్నారు. వీరిద్దరూ సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందినవారు. 10,015 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగింత ఖరీఫ్ 2023–24లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (౧+ూజూజూ), పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సుగ్లాంపల్లి గ్రామంలోని లక్ష్మి ఇండస్ట్రీస్‌కు కస్టమ్ మిల్లింగ్ కోసం 10,015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని అప్పగించారు. ఈ ధాన్యానికి అనుగుణంగా 6,662.880 మెట్రిక్ టన్నుల జవీ= బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,577.289 మెట్రిక్ టన్నుల జవీ= బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి అందించినట్లు అధికారులు గుర్తించారు. అదనంగా 64.872 మెట్రిక్ టన్నుల జవీ=కు సమానమైన నగదును స్వీకరించినట్లు తెలిపారు.

**రూ.24.18 కోట్ల ఆర్థిక నష్టం**

దీంతో 5,020.719 మెట్రిక్ టన్నుల జవీ= బియ్యం బకాయి ఉండగా, దానికి సమానమైన 7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్ అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారం వల్ల ప్రభుత్వానికి రూ. 24,18,59,070ల ఆర్థిక నష్టం జరిగినట్లు నిర్ధారించారు.

**భౌతిక తనిఖీలో బయటపడిన వ్యవహారం**

ఈ నెల 6న సివిల్ సప్లైస్ అధికారులు లక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును భౌతికంగా తనిఖీ చేశారు. కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్‌కు అప్పగించిన ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన స్టాక్ మిల్లు ప్రాంగణంలో భౌతికంగా అందుబాటులో లేదని తనిఖీల్లో గుర్తించారు. ప్రభుత్వ ధాన్యం నిల్వలను సక్రమంగా లెక్కల్లో చూపకపోవడంతో ధాన్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగం చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ౧+ూజూజూ పెద్దపల్లి జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం, బియ్యం విషయంలో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ బి. రామ్‌రెడ్డి హెచ్చరించారు.

# పంట కుంటలతో భూగర్భ జలాల పెంపు

**ధర్మారం, ఆగస్టు17(ప్రజా జ్యోతి):**

వర్షపు నీటిని పంట పొలాల్లో నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించేందుకు పంట కుంటలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని రామయ్యపల్లి సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ అన్నారు. ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో సోమవారం వీబీజీ రామ్ పథకం ద్వారా మంజూరైన పంట కుంట పనులను సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడంతో రైతులు ఎలాంటి ఖర్చు లేకుండా పంట కుంటలను నిర్మించుకునే అవకాశం కల్పించిందన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం ద్వారా పంటలకు సాగునీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలమట్టాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పొలాల్లో పంట కుంటలను నిర్మించుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ రాణి, ఈసీ మల్లయ్య, టీఏ ఎండీ హస్సన్, మేటి కోట మహేందర్‌తో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# గోపాలరావు పేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించండి....

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు...

**రామడుగు, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

గోపాలరావు పేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని సోమవారం గోపాలరావు పేట గ్రామస్తులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పలు గ్రామాలను కలుపుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఇప్పటికీ అది తుది దశలోనే ఉన్నందున రెవెన్యూ సేవలు పొందేందుకుగాను గ్రామస్తులకు మండలం దూరంగా ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇదిలా ఉండగా గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే సత్యం గర్షకుర్తి గ్రామాన్ని మండలం గా చేస్తానని హామీ ఇవ్వడంతో మళ్లీ గోపాల్రావుపేట గ్రామం మండల కేంద్రంగా ప్రకటించాలని వాదన ముందుకు వచ్చింది. గోపాల్రావుపేట గ్రామస్తులు కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి గోపాలరావుపేట గ్రామాన్ని చాలామంది ప్రజాప్రతినిధులు మండల కేంద్రంగా ప్రకటిస్తానని చెబుతున్నారే తప్ప మా కల కలగానే మిగిలిందని ఈ ప్రభుత్వమైనా ప్రత్యేక చొరవ చూపి మండల కేంద్రంగా ప్రకటించాలని సోషల్ మీడియా వేదికగా వినతులు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కొత్తూరులో విద్యుత్ ఓవర్‌లోడ్‌కు చెక్

- ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన సర్పంచ్ సంగీత

**ధర్మారం, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని 8, 9వ వార్డుల్లో తరచూ తలెత్తుతున్న విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యకు పరిష్కారం లభించింది. నూతనంగా ఏర్పాటు చేసిన 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో 8, 9వ వార్డుల్లో తరచూ తలెత్తుతున్న విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్య పూర్తిగా తొలగిపోనుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సామల నాగభూషణం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య, వార్డు సభ్యులు మీనుగు లావణ్య రమేష్, నెరువట్ల రవి, ముద్దం పుష్ప భూమయ్య, కోడూరి నాగజ్యోతి కనకయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా రమేష్, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నెరువట్ల రాజయ్య, జేఎల్ఎం ప్రకాష్, స్థానికులు మీనుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# తాడు ఆట పేరుతో భక్తులను మోసం చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్

**వేములవాడ,ఆగస్టు,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని దేవస్థానం పరిసర ప్రాంతంలో అక్రమ కార్యకలా పాలపై ,వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, దృష్టిసారిం చారు. నిందుతుల వివరాలు తెలియజేసారు.ూా-1: రాయపురం సురేందర్, ౯ా/శీ మల్ల య్య, వయస్సు 42 సంవత్సరాలు, వృ త్తి: ఆటో డ్రైవర్, ఐనవోలు గ్రామం & మండలం, హనుమకొండ జిల్లా.ూా-2: పల్లకొండ. దేవేందర్, తండ్రి,సూరయ్య ,వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి:మిల్లర్ ఆపరేటర్, ఆత్మకూరు గ్రామం అండ్ మండలం, హనుమకొండ.జిల్లా,ఐనవోలు గ్రామనికి చెందిన సురేందర్,హనుమ కొండ జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెంది నదేవేందర్ అనే ఇద్దరు వ్యక్తులు వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామిఆలయానికి వచ్చే భక్తులను లక్ష్యంగా చేసుకుని“తాడు ఆట” పేరుతో జూదం నిర్వహిస్తూ మోసాలకు పాల్పడు తున్నట్లు విశ్వస నీయసమాచారంమేరకునిఘాఏర్పాటు చేసి తాడు ఆట నిర్వహిస్తున్నప్రదేశంపై దాడి చేసి తాడు ఆటతో జూదం నిర్వ హిస్తున్న సురేందర్, దేవందర్ లను అ దుపులోకి తీ సుకొని వారిపై కేసు నమో దుచేసి వారి వద్ద నుంచి తాడుఆటకు ఉపయోగించే సామగ్రి, అప్పం పెన్సిళ్లు, నగదురూ. 2,000/-నుస్వాధీనంచేసుకొని ఈరోజు రిమాండ్ కి



తరలించడం జరి గిందన్నారు. భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడటం, జూదం నిర్వహించడం, ఇతర చిన్నచిన్న నేరాలకు పాల్పడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. ఇలాంటిఅక్రమకార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సి.ఐ సూచించారు.

# ఫామ్ పాండ్ నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాష



**కొనరావుపేట, ఆగస్టు.17(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు నీటి సంరక్షణ లక్ష్యంగా రైతు తిక్కల బాబు, పొలంలో ఫామ్ పాండ్ కాంపౌండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా, ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా, మాట్లాడుతూ.. వర్షపు నీటిని నిల్వ చేస్తూ భూగర్భ జల మట్టాన్ని పెంచడంలో ఫామ్ పాండ్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు అదనపు్దాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఫామ్ పాండ్ నీటిని ఉపయోగించుకుని ఒకవైపు చేపల పెంపకం, మరొకవైపు చిన్న తరహా తోటలు ఏర్పాటు చేసుకుని కూరగాయల సాగు చేపట్టవచ్చని సూచించారు. అంతేకాకుండా, తీవ్రమైన ఎండలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ పాండ్‌లో నిల్వ ఉన్న నీటిని అత్యవసర వ్యవసాయ అవసరాలకు, తోటల సాగుకు వినియోగించుకోవచ్చని వివరించారు. రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించడంతో పాటు భూగర్భ జలాల పెంపకానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతు కూడా నీటి సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, పంచాయతీ కార్యదర్శి రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్ సంధ్య, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**కొనరావుపేట, ఆగస్టు.17(ప్రజాజ్యోతి)**

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని నాగదేవత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాగదేవతకు పాలు, పసుపు, కుంకుమ సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# జర్నలిస్టుల గూడుపై కాంగ్రెస్ అక్కసు..

- కక్షపూరిత కుట్రలను సహించేది లేదు
- రెండు దశాబ్దాల కలను చిదిమేస్తారా?:
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ నిప్పులు..
- రెండో రోజుకు చేరిన హుజురాబాద్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష లు
- కాంగ్రెస్ వార్తలను బహిష్కరిస్తామని వీణవంక జర్నలిస్టుల హెచ్చరిక...

**హుజురాబాద్, ఆగస్టు 17, ప్రజా జ్యోతి :**

జర్నలిస్టుల నివేశన స్థలాలపై కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. కాంగ్రెస్ నాయకుడు గూడూరి స్వామిరెడ్డి ఉద్దేశపూర్వకంగానే కేసులు వేసి మీడియా ప్రతినిధులను వేధింపులకు గురిచేస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ నిప్పులు చెరిగారు. హుజురాబాద్‌లో జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరగా, దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.

**అప్పులు తెచ్చి గూడు కట్టుకుంటే అడ్డంకుంటారా ?**

సుమారు 20 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా స్థలాలు కేటాయిస్తే, అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్న దశలో కాంగ్రెస్ నేతలు అడ్డుపడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని బండ శ్రీనివాస్ మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టుల సంక్షేమానికి అండగా నిలవాల్సింది పోయి, అధికార మదంతో వారి ఆశలను కాలరాస్తారా అని ప్రశ్నించారు. ఈ అక్రమ కేసుపై కాంగ్రెస్ అధిష్ఠానం తన వైఖరిని వెంటనే స్పష్టం చేయాలని, పెట్టిన తప్పుడు కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో అండగా పోరాడుతుందని స్పష్టం చేశారు.

**ఉద్యమం ఉధృతం...**

**-కాంగ్రెస్ వార్తల బహిష్కరణకు పిలుపు!**

హుజురాబాద్ జర్నలిస్టుల పోరాటానికి మద్దతుగా వీణవంక ప్రెస్ క్లబ్ ప్రతినిధులు భారీ ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే, వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని కార్యక్రమాలు, వార్తలను సంపూర్ణంగా బహిష్కరిస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు కేశిరెడ్డి లావణ్య, ప్రతాప మంజుల, మాజీ కౌన్సిలర్ మారేపల్లి సుశీల, తాళ్లపల్లి శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మయ్య, వీణవంక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జె సతీష్ ప్రధాన కార్యదర్శి పి శంకర్,కార్యదర్శి పరశురాం, ఓరం సాగర్, ఎమ్మె సాజిద్, శ్రీనివాస్, కిరణ్ తో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఉద్యమానికి మద్దతు పలికారు.

# పట్టణంలోని అక్రమ పశువధ, అనుమతులు లేని కళ్యాణి బిర్యానీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- గడప కిషోర్ రావు విశ్వ హిందూ పరిషత్

**వేములవాడ,ఆగస్టు,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని గోవధశాలలు, అక్రమ పశువధ మరియు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ వేములవాడ అర్బన్ మండల అధికారులకు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు వినతిపత్రం సమర్పించారు. వేములవాడ రాజన్న దేవస్థానానికి కోడె మొక్కులు చెల్లించే ప్రత్యేక సంప్రదాయం ఉన్నందున గోవులు, కోడెలను భక్తులు పవిత్రంగా భావిస్తారని తెలిపారు. పశు వైద్యాధికారి ధృవపత్రాలు, సంబంధిత అనుమతులు లేకుండా పశు వధ జరుగుతున్నట్లయితే వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లు, ఇతర మాంస విక్రయ కేంద్రాలపై



కూడా అధికారులు తనిఖీలు నిర్వహించి, ఉల్లంఘనలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించాలని గడప కిషోర్ రావు విజ్ఞప్తి చేశారు.

# బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**వీణవంక, ఆగస్టు 17 ( ప్రజాజ్యోతి )**

ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని వీణవంక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల సమ్మయ్య తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో దున్నిన అనంతరం ట్రాక్టర్‌ను పొలంలోనే ఉంచి ఇంటికి వెళ్లాడు. రెండు రోజుల తర్వాత పొలం వద్దకు వెళ్లి చూడగా ట్రాక్టర్‌కు అమర్చిన బ్యాటరీ కనిపించకపోవడంతో ఈ నెల 15న వీణవంక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో కొలిపాక శ్రీకాంత్ బ్యాటరీని దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.



# ప్రేమ వివాహం విషయంలో వ్యక్తిపై కత్తితో దాడి ఇద్దరు అరెస్ట్

- చందుర్తి సీఐ రవీందర్

**కొనరావుపేట, ఆగస్టు.17(ప్రజా జ్యోతి)**

ప్రేమ వివాహం విషయంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించినట్టు చందుర్తి సీఐ రవీందర్ ,తెలిపారు సిఐ తెలిపిన వివరాల ప్రకారం కొనరావుపేట గ్రామానికి చెందిన దండగుల సురేష్, ఎల్లారెడ్డిపేట మండలం కంచర్ల గ్రామానికి చెందిన గోగుల రామకృష్ణ ,ఇద్దరి స్నేహితులు నిందితుడు సురేష్, యొక్క చెల్లెలు మరియా మల్కాపేట గ్రామానికి చెందిన శివరాత్రి అజయ్ ను ప్రేమ వివాహం చేసుకుంది. నిందితుని తాత మరణించడంతో అజయ్ మరియు మరియా కోనరావుపేటకు వచ్చారు. ఈ క్రమంలో నిందితుని తల్లి యాదవ్వకు మరియు మరియాకు మధ్య గొడవ జరిగింది. ఈ విషయాన్ని తల్లి సురేష్ కు చెప్పగా, మరియా నిమ్మపల్లికి వెళ్లినట్లు తెలుసుకున్నాడు. తన బావ అజయ్ ను చంపాలనే ఉద్దేశంతో సురేష్ తన స్నేహితుడు రామకృష్ణను బైక్ పై నిమ్మపల్లికి తీసుకెళ్లి, అజయ్ పై వెంట తెచ్చుకున్న కత్తితో ఛాతీలో, కడుపులో మరియు వీపుపై పొడిచాడు. దీంతో అజయ్ కు రక్త గాయాలయ్యాయి. వెంటనే ఆయన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, సోమవారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనము మరియు కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి సిబ్బందిని సీఐ అభినందించారు.



# కొండపాక మానేరు వాగులో అక్రమ ఇసుక రవాణా

వీణవంక, ఆగస్ట్ 17(ప్రజాజ్యోతి )

కొండపాక మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని వీణవంక పోలీసులు అరెస్ట్ చేసి, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. వీణవంక మండలం కొండపాక మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో సోమవారం ఉదయం 11:30 గంటల సమయంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కోలుగురి రాజ్‌కుమార్ (25), తండ్రి సమ్మయ్య, కొండపాక గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతను ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌గా ఉన్నట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు:ట్రాక్టర్ నంబర్: ఝా 02 ఖణ 4422 ట్రాలీ నంబర్: ఝా 02 ఖణ 4423అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించడంపై నిందితుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, ఎంతటి వారైనా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని వీణవంక పోలీసులు హెచ్చరించారు.



## మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

కాల్వశ్రీరాంపూర్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాపల్లి రాముడుతోపాటు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు పలు సమస్యలపై విజ్ఞాపన పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

కరీంనగర్ క్రైం, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):

అనుమతులు లేకుండా మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు బొమ్మకల్ లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద సోమవారం పట్టుకున్నారు.రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న చేగుర్తి గ్రామానికి చెందిన మిరియాల నరేష్, బెజ్జంకి సంతోష్, చామనపల్లి నాగరాజులను అదుపులోకి తీసుకుని,మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు పంపించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని ఆయన హెచ్చరించారు.



## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కొత్తపల్లి , ఆగస్టు 17 (ప్రజాజ్యోతి )



బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కరీంనగర్ జిల్లా నూతన కమిటీని సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజు, రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ సమక్షంలో సబ్బండ కులాలను కలుపుకుని నూతన కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా నిమ్మల అంజయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పల్లె రాజశేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పోలే శ్రీనివాస్ యాదవ్, కవ్వంపల్లి మల్లేష్ మహారాజ్, మహ్మద్ మునోవర్ దూదేకుల ఎన్నికయ్యారు. కార్యదర్శిగా తమ్మనవేని రాములు యాదవ్‌ను ఎన్నుకున్నారు.సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా కనుకుట్ల సతీష్ నేత (పద్మశాలి), ఆవుల శ్రీనివాస్ (మున్నూరు కాపు), గజ్జెల రవీందర్ (ఎస్సీ) నియమితులయ్యారు.సహాయ కార్యదర్శులుగా చట్టేపల్లి నరేందర్ (మున్నూరు కాపు), బొంగిని రమేష్ గౌడ్, రంగనవేణి రవీందర్ ముదిరాజ్, జెరిపోతుల నాగరాజు మహారాజ్ ఎంపికయ్యారు.కోశాధికారిగా బోదాసు ప్రవీణ్ వడ్డెరను ఎన్నుకున్నారు. అదేవిధంగా 21 మంది కార్యవర్గ సభ్యులతో కరీంనగర్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, సబ్బండ కులాల హక్కుల సాధనకు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మద్దుల గోపాల్ రెడ్డి

ఎండపల్లి, ఆగస్టు 17, ప్రజా జ్యోతి

ఎండపల్లి మండలంలోని బాధిత కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి సోమవారం పరామర్శించారు.పాత గూడూరు గ్రామానికి చెందిన బలిజపెల్లి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన నులిగొండ వేణుగోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అలాగే గుల్లకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొన్నం లక్ష్మణ్ తండ్రి పొన్నం నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి, ఒక్కో కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించి,.బాధిత కుటుంబాలకు అండగా నిలిచి భరోసా ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్, పలు గ్రామాల సర్పంచులు , ఎంజీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఎండపల్లి,ఆగస్టు 17, ప్రజా జ్యోతి

మండలంలోని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి కోరారు.ఈ మేరకు సోమవారం మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో వసతుల కొరత ఉందన్నారు. అక్కడక్కడప్రహరీ గోడలు లేకపోవడంతో వీధికుక్కలు పాఠశాలల్లోకి ప్రవేశించే ప్రమాదం ఉందని దీంతో విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందన్నారు.అలాగే ఉన్నత పాఠశాలల్లో మూత్రశాలల నుంచి దుర్గంధం వెదజల్లుతోందని,స్కావెంజర్లు లేకపోవడంతో పాఠశాలల్లో పరిశుభ్రత లోపిస్తోందన్నారు.ప్రభుత్వం, అధికారులు సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని కోరారు.మండల వ్యాప్తంగా పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని చెన్న కుమారస్వామి కోరారు.



# ఎంఈఓగా మోహన్‌రెడ్డి బాధ్యతలు

**బుగ్గారం ఆగస్టు 17(ప్రజాజ్యోతి ):**

బుగ్గారం మండల విద్యాధికారిగా అన్నాడి మోహన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంఈఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలతో బాధ్యతల నుంచి తప్పుకోవడంతో, బుగ్గారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మోహన్‌రెడ్డిని ఎంఈఓగా నియమించారు.ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. అందరి సహకారంతో మండలంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, విద్యారంగంలో బుగ్గారం మండలాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మోహన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో మాజీ ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, శ్రీలత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజయ్‌కుమార్, సతీష్‌రావు, కొమరయ్య, రాజేష్, అశోక్, ప్రకాష్, ఎంఆర్‌సీ సిబ్బంది పురుషోత్తం, రాజేష్, హరిత, సమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మండల స్థాయి ప్రజావాణికి అనూహ్య స్పందన, సమస్యల పరిష్కారంలో వేగవంతం

## - ప్రజావాణి, ఎంపీడీఓ కృపాకర్,




**ఎండపల్లి, ఆగస్టు 17,ప్రజాజ్యోతి,**

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో,ప్రారంభమైందిఎంపీడీవో కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు, స్వీకరించారు.వివిధ గ్రామాల ప్రజలు సంక్షేమ పథకాలు, పింఛన్లు, భూ సమస్యలపై పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర 11 రకాల వినతులను సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ప్రజలు నేరుగా అధికారులకు సమస్యలు వివరించడంతో ప్రజావాణికి మంచి స్పందన లభించింది.వినతులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృపాకర్ తెలుపుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పించారు.ప్రతి వినతిని సంబంధిత అధికారులు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని , సూచించారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 'బీర్‌పూర్ గుడుంబా' సెగ.. ఎంపీడీవో కు యువత ఫిర్యాదు!

- నాటుసారా దందాతో పేదల ప్రాణాలు గాల్లో దీపాలు- పక్షవాతం బారిన పడి మంచాన పడుతున్న యువత.. రోడ్డున పడుతున్న కుటుంబాలు

- శాశ్వతంగా అరికట్టకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు: 'యువ చైతన్య యూత్' హెచ్చరిక

**బీర్ పూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

బీర్‌పూర్ మండల కేంద్రంలో విచ్చలవిడిగా సాగుతున్న గుడుంబా (నాటుసారా) దందా సోమవారం మండల కేంద్రంలో జరిగిన 'ప్రజావాణి' (గ్రీవెన్స్ డే) వేదికగా కలకలం రేపింది. ఏళ్లుగా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం వల్ల అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయని, తక్షణమే గుడుంబాను అరికట్టాలంటూ 'యువ చైతన్య యూత్ – బీర్‌పూర్' ప్రతినిధులు రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు.

**మహమ్మారిగా మారిన గుడుంబా:**

ఈ సందర్భంగా యువ చైతన్య యూత్ ప్రెసిడెంట్ హరీష్ కాల్వ మరియు సభ్యులు మాట్లాడుతూ.. బీర్‌పూర్ మండల కేంద్రంలో గుడుంబా తయారీ, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాటుసారాకు బానిసలై గ్రామంలో ఎంతో మంది యువకులు, మధ్యవయస్సులు తీవ్ర అనారోగ్యాల బారిన పడి అకాల మరణం చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరికొంతమంది పక్షవాతం (పారాలిసిస్) వచ్చి మంచానికే పరిమితమై, లేవలేని స్థితికి చేరుకున్నారని వివరించారు. ఇల్లాలు తాళిబొట్లు తెగుతుంటే, కన్నపిల్లలు దిక్కులేనివారవుతున్నారని, వారిని నమ్ముకున్న కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని కన్నీరు పెడుతున్నారు.

**మామూలు దాడులతో సరిపెడుతున్నారు!**

ఎక్సైజ్, స్థానికంగా ఉన్న పోలీస్ అధికారులకు గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా లాభం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు ఏదో నామమాత్రంగా




దాడులు చేసి, బెల్లం పానకాలు, డ్రమ్ములు ధ్వంసం చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, ఈ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు వెనుతిరిగిన కొద్ది రోజులకే తయారీదారులు మళ్లీ యథావిధిగా వ్యాపారాన్ని సాగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.

**కఠిన చర్యలు తీసుకోకుంటే ఉద్యమం తప్పదు!**

మండల అధికారులు, పోలీస్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బీర్‌పూర్ మండలంలో గుడుంబా రహితంగా మార్చేందుకు కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గుడుంబా తయారు చేసే వారిపై, విక్రయించే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత నివారణ చర్యలు చేపట్టకపోతే, గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ ప్రతినిధులు సిహెచ్. సుభాష్, శ్రీనివాస్, సతీష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ 8 వినతుల స్వీకరణ

**బీర్ పూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కొరకు "ప్రజావాణి" (ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 8 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు తమ భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, మరియు గ్రామాలలోని ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై అధికారులకు అర్జీలను సమర్పించారు. వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహశీల్దార్, మండల పరిషత్ అధికారి లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.




# నానో ఎరువులతో పంటలకు మెరుగైన దిగుబడులు

- ఫెర్టిలైజర్ యాప్‌తో ఎరువుల బుకింగ్

**బుగ్గారం, ఆగస్టు 17(ప్రజాజ్యోతి ):**

అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) ఆధ్వర్యంలో బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నానో ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలు, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయాధికారి అక్షిత మాట్లాడుతూ దేశంలో నానో ఎరువుల వినియోగం ఐఎఫ్‌ఎఫ్‌సీఓ ప్రవేశపెట్టిన నానో యూరియాతో ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం నానో యూరియా, నానో డీఏపీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాధారణ యూరియా వినియోగంలో 2530 శాతం వరకు మాత్రమే నత్రజని మొక్కలకు అందుతుండగా, నానో యూరియా వినియోగంతో 8085 శాతం వరకు నత్రజని మొక్కకు అందుతుందన్నారు.రైతులు తొలిదఫా అదుగుమందుతో పాటు సాధారణ యూరియాను వినియోగించి, అనంతరం రెండు దశల్లో నానో యూరియాను పైపాటుగా పిచికారీ చేస్తే మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు.ఫెర్టిలైజర్ యాప్‌తో ఎరువుల బుకింగ్‌కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్' యాప్ ద్వారా రైతులు అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగానికి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని సూచించారు. నమోదు చేసుకోని రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ యాప్ జిల్లాలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో గంగాపూర్ గ్రామ సర్పంచ్ రాయిళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుర్రపు తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.



# కథలాపూర్ ప్రజావాణికి 9 దరఖాస్తులు

**కథలాపూర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 దరఖాస్తులు అందాయి. వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను అధికారులకు సమర్పించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 2, ట్రాన్స్‌కోకు 2, వ్యవసాయ శాఖకు 1, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ శంకర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

**కోరుట్ల రూరల్, ఆగస్టు 17(ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. విద్యార్థులు ఈ నోట్‌బుక్స్‌ను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలని సర్పంచ్ రంజిత్ రెడ్డి ఆకాంక్షించారు.



# బీడీ కార్మికులు, వృద్ధులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి

## - కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి
## - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు
## - కోరుట్ల పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా



**కోరుట్ల,ఆగస్ట్ 17 ప్రజాజ్యోతి**

బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం బిఆర్ఎస్ పట్టణ, మండల నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని, ఆందోళనకు మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నాలో మహిళలు వివిధ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించి, బీడీలు చుడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు అందించాలని, అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని కోరారు.



పెన్షన్లు, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, సర్పంచులు, పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బీడీ కార్మికులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం ప్రజావాణిలో పలు విజ్ఞాపనలు

**బుగ్గారం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి ):**



బుగ్గారం గ్రామానికి మరో 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి కోరారు. సోమవారం నిర్వహించిన మండల ప్రజావాణిలో నోడల్ అధికారి, ఎంపీడీవో ఎం. సుమంత్‌కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. బుగ్గారం మండల కేంద్రంలోని డబుల్ రోడ్డు, డ్రైనేజీ పనులు నాణ్యతా లోపంతో చేపట్టడం వల్ల ప్రజలకు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. బాధితులకు నష్టపరిహారం అందించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మండల మహిళా సమాఖ్య, మహిళా వీఓ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్లు 729, 730లోని ప్రభుత్వ భూమిని గుర్తించి భవనాలకు కేటాయించాలని కోరారు.వినతులను సంబంధిత శాఖలకు పంపించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీవో బింగి సురేష్ హామీ ఇచ్చారు.



# రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావును కలిసిన బిజెపి నేతలు

**కోరుట్ల,ఆగస్ట్ 17 ప్రజాజ్యోతి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును సోమవారం జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావు, పూదరి అరుణ, మెట్పల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు ధోనికేల నవీన్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, మల్లాపూర్ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అందరూ కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై పార్టీ సీరియస్ గా చర్యలు తీసుకుంటుందని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.

# అన్నదాత - విద్యుత్ ప్రదాత

## - పోరుమల్లలో రెండు పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్ట్ లు గ్రిడ్ కు అనుసంధానం.

**మేడిపల్లి ఆగస్టు 17 ప్రజా జ్యోతి**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో 1 మెగావాట్ చొప్పున రెండు పీఎం-కుసుమ్ సోలార్ ప్లాంట్లు నిర్మాణం పూర్తి చేసుకొని సమీప 33/11 కేవీ సబ్‌స్టేషన్ కట్లెకుంట వద్ద జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ బొంకూరి సుదర్శనం గ్రిడ్ కు విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి పీఎం-కుసుమ్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పుష్కలమైన అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు అన్నదాతగా ఉన్న రైతన్న విద్యుత్ ప్రదాతగా మారి హరిత ఇంధన ఉత్పత్తిలో భాగస్వామ్యం కావడం సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 23 దరఖాస్తుదారుల్లో నేటి రెండుతో కలిపి ఇప్పటివరకు మొత్తం నాలుగు పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులు గ్రిడ్ కు అనుసంధానం జరిగిందని, వీటి సామర్థ్యం నాలుగు మెగావాట్లు అని చెప్పారు. రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 95 మంది రైతులు ఈ పథకం కింద నమోదు చేసుకొని 125.9 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఎన్పీడీసీఎల్ సంస్థతో రైతులు 25 ఏండ్ల కొరకు పీపీఏ అగ్రిమెంట్లు చేసుకున్నారని, వారు ఉత్పత్తి చేసిన ప్రతీ యూనిట్ కు రూ.3.13 చొప్పున డిస్కం చెల్లిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు 10 ప్లాంట్లు 14 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాయని పేర్కొన్నారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ నుండి రోజుకు సుమారు 4500 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ఏటా 16 లక్షల యూనిట్లకు పైగా జరిగే ఉత్పత్తి పై మొత్తం రూ.50 లక్షల ఆదాయం సమకూరుతుందని, ఒక మెగావాట్ ప్లాంటుకు రూ.3.5 కోట్లు ఖర్చు అవుతుందని, తమ పెట్టుబడి పదేళ్లలో వాపసు వస్తుందని చెప్పారు. అగ్రిమెంట్లు చేసుకున్న రైతులు త్వరితగతిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోపు ఉత్పత్తి ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్కం డీఈలు మధుసూదన్, గంగారాం ఏడీఈ లు రఘుపతి, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఏఈలు అర్జున్, శ్రీనివాస్, జ్యోతి, రెడ్కో ఏడీవో లక్ష్మీకాంత్, ప్లాంట్ యజమానులు నాగిరెడ్డి సాగర్, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మండల స్థాయి ప్రజావాణి ప్రారంభం

## - అర్జీలు స్వీకరించిన ఎంపిడివో రామకృష్ణ

**కోరుట్ల,ఆగస్ట్ 17 ప్రజాజ్యోతి**

కోరుట్ల మండల స్థాయి ప్రజావాణి సోమవారం నుండి ప్రారంభం అయ్యింది. మండల స్థాయిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 09 అర్జీలు అందినట్లు కోరుట్ల ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలిపారు. అర్జీలలో రెవెన్యూ శాఖకు 05, మున్సిపాలిటీకి 01, విద్యుత్ శాఖకు 01, లేబర్ ఆఫీసుకు 01, డీఆర్డీవో కార్యాలయానికి 01 చొప్పున అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..ప్రజల నుంచి అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, ఎస్సై శ్యామ్ రాజ్ తో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

## - కలెక్టరేట్ ప్రజావాణిలో 41 వినతులు స్వీకరణ

## - ఇకపై అన్ని ఫైళ్లు 'ఈ-ఆఫీస్' ద్వారానే పంపాలని ఆదేశం

**జగిత్యాల టౌన్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చే అర్జీలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుండి స్వయంగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

**బాధితుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరడానికే ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తుంటారని పేర్కొన్నారు. అధికారులు తమ శాఖల వారీగా అందిన ప్రతి ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించాలని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని స్పష్టం చేశారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్‌లో ఉంచకూడదని కలెక్టర్ గట్టిగా ఆదేశించారు. కాగా, ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై మొత్తం 41 వినతులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖల



అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

**అన్నీ 'ఈ-ఆఫీస్' ఫైళ్లే..**

పాలనలో పారదర్శకత, వేగం పెంచేలా జిల్లా అధికారులు ఇకపై అన్ని ప్రభుత్వ ఫైళ్లను కేవలం 'ఈ-ఆఫీస్' సాఫ్ట్‌వేర్ ద్వారా మాత్రమే పంపాలని, భౌతిక (ఫిజికల్) ఫైళ్ల విధానాన్ని పక్కనపెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి బాటలోనే నడవాలి ఎంఈఓ చెరుకు రాజయ్య

**జగిత్యాల రూరల్ ఆగస్టు 17(ప్రజజ్యోతి)**

సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన స్ఫూర్తి బాటలోనే ప్రతి ఒక్కరూ నడవాలని గొల్లపల్లి మండల విద్యాధికారి చెరుకు రాజయ్య పిలుపునిచ్చారు. ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రాజయ్య.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను సాధించగలమని అంబేద్కర్ నాడే చాటిచెప్పారని గుర్తుచేశారు. ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి సోమవారం ఈ సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కమిటీ సభ్యుడు గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించడమే తమ లక్ష్యమని, ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ కే. రాజేందర్, అధ్యాపకులు అనుమల్ల నరేందర్, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ మండల అధ్యక్షుడు తాడూరి శ్రీనివాస్, దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర రాజయ్య, నక్క విజయ్, చింతపల్లి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం.. అధికారులకు కీలక ఆదేశాలు!

**జగిత్యాల టౌన్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

కొండగట్టు వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు - లారీ ప్రమాద ఘటనపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆయన ఫోన్‌లో మాట్లాడి ప్రమాద వివరాలు, కారణాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఘటనపై దగ్గరుండి పర్యవేక్షించాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, తక్షణ సహాయం అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# మండల స్థాయి ప్రజావాణికి 10 దరఖాస్తులు

మేడిపల్లి ఆగస్టు 17 ప్రజా జ్యోతి

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ యొక్క సమస్యలను ప్రజావాణిలో వివిధ అధికారులకు తమ యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో ఇచ్చారు. ఇందులో భాగంగా ఈ రోజున మొత్తం 10 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో భాగంగా మండలంలోని కల్వకోట గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ యందు సాంఘిక శాస్త్రము ఉపాధ్యాయుని కొరత ఉందని, కల్వకోట పాఠశాలలో ప్రస్తుతము 91 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల విద్యా బోధనను, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కల్వకోట పాఠశాలకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయున్ని నియమించాలని ప్రజావాణిలో గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ దరఖాస్తు సమర్పించాడు.




# కొండగట్టు సమీపంలో ఆర్టీసీ బస్సు-లారీ ముఖాముఖి ఢీ: పలువురికి తీవ్ర గాయాలు!

జగిత్యాల క్రైమ్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):

జగిత్యాల - కరీంనగర్ ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొండగట్టు పెట్రోల్ బంక్ సమీపంలో కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును, ఎదురుగా వస్తున్న లారీ అత్యంత బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతినగా, అందులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు క్షేత్రస్థాయికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అత్యవసరంగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

# ఎంపీడీఓకు బీఆర్ఎస్ వినతి

బీర్ పూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):




తెలంగాణ సమాజంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని, అలాగే నూతన పెన్షన్ దరఖాస్తులను తక్షణమే ఆమోదించాలని కోరుతూ బీర్ పూర్ మండల భారత్ రాష్ట్ర సమితి శాఖ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ నోడల్ ఆఫీసర్ కి 'ప్రజావాణి వినతి పత్రం' ద్వారా బీఆర్ఎస్ నాయకులు ప్రజల సమస్యలను వివరించారు. పేద కుటుంబాలలో ఆడపిల్లల వివాహాలకు ఎంతో ఆసరాగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి అనవసరమైన నిబంధనలు లేకుండా, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీటితో పాటు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న బీడీ కార్మికుల పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు మరియు చేయూత పెన్షన్లలో మిగిలిపోయిన ఇతర కేటగిరీల నూతన దరఖాస్తులను తక్షణమే స్వీకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు ₹2,500 అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి, అర్హులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పేదలు, వృద్ధులు, బీడీ కార్మికులు మరియు మహిళలకు సంబంధించిన ఈ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలకు ఎంతో ముఖ్యమైనవని బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన ప్రజల దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి, ప్రభుత్వానికి నివేదికలు పంపి, త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ ప్రజావాణిలో సర్పంచ్ సీపతి స్వాతి వినతి

- అంగన్‌వాడీ రిజర్వేషన్ సవరించాలి,
- ప్రభుత్వ భూములను కాపాడాలి

బీర్‌పూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):




బీర్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కోమన్‌పల్లి సర్పంచ్ సీపతి స్వాతి పాల్గొని, మండల నోడల్ ఆఫీసర్ (ఎంపీడీవో)కు రెండు వేర్వేరు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.

**అంగన్‌వాడీ పోస్టుల భర్తీ, రిజర్వేషన్ సవరణ:**

కోమన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన బీసీ-ఈ రిజర్వేషన్‌ను సవరించాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో ఈ వర్గానికి చెందిన అర్హులైన మహిళలు ఎవరూ లేనందున, అత్యధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఈ పోస్టును కేటాయించాలన్నారు. అలాగే, దొంకేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వ భూముల రక్షణ:**

కోమన్‌పల్లి అనుబంధ గ్రామమైన దొంకేశ్వరం శివారులోని సర్వే నెంబర్లు 52, 103, 104 లలో గల ప్రభుత్వ భూములను చుట్టుపక్కల రైతులు ఆక్రమించుకుంటున్నారని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం జరుగుతున్న పైలట్ ప్రాజెక్ట్ సర్వే నెపంతో ఈ భూములు చేజారే ప్రమాదం ఉందని, ముఖ్యంగా సర్వే నెంబర్ 52 భూమిని కాపాడాలని కోరారు. గతంలో సర్వే నెంబర్ 103 లోని 27 గుంటల భూమి ఆక్రమణపై గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన విషయాన్ని గుర్తుచేస్తూ.. రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కొండగట్టు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):



కొండగట్టు వద్ద సోమవారం రాత్రి ఆర్టిసి బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంటనే సందర్శించి పరామర్శించారు. క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. బాధితులు దూర ప్రాంతాల వారు కావడంతో, వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు భోజన సౌకర్యం కల్పించాలని ఏవోకు సూచించారు. ప్రస్తుతం గాయపడిన 25 మంది ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎవరికీ ప్రాణాపాయం లేదని తెలిపిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తరపున బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శలలో సమిండ్ల శ్రీనివాస్, పిట్ట ధర్మరాజు, పంబాల రాము, శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.